




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 136

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 24 అక్టోబర్ 2026


## రేపు ఢిల్లీకి వెళుతున్న చంద్రబాబు

- ఒక్క రోజు ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు
- రేపు అర్ధరాత్రికి మళ్లీ అమరావతికి చేరుకోనున్న సీఎం
- కేంద్ర పెద్దలను కలిసే అవకాశం



**అమరావతి, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఇది కేవలం ఒక్కరోజు పర్యటన మాత్రమే కావడం గమనార్హం. రేపు మధ్యాహ్నం అమరావతి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి, అక్కడ అధికారిక కార్యక్రమాలు ముగించుకుని అదే రోజు అర్ధరాత్రికి తిరిగి అమరావతి చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంలోని పలువురు ముఖ్య నేతలతో భేటీ అయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ అంశాలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై చర్చించే వీలుంది. అలాగే ఢిల్లీలోని జన్‌పథ్‌లో జరగనున్న ఒక ప్రత్యేక అధికారిక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని తెలుస్తోంది. అయితే, ఢిల్లీ పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, ఎవరెవరితో సమావేశమవుతారనే వివరాలు అధికారికంగా వెలువడాల్సి ఉంది.

## ముగిసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలక సమావేశం

- చంద్రబాబు నివాసంలో జరిగిన సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో చర్చలు
- రెబల్స్ సమస్యను పరిష్కరించి, సమన్వయంతో ముందుకెళ్లాలని నిర్ణయం



**అమరావతి, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ ముగిసింది. సీఎం నివాసంలో సుమారు అరగంట పాటు సాగిన ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తలెత్తిన తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. కూటమిలోని మూడు పార్టీల (టీడీపీ, జనసేన, బీజేపీ) మధ్య సీట్ల సర్దుబాటు, నామినేషన్ల అనంతరం క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై నేతలు సమీక్షించారు. ముఖ్యంగా, పలుచోట్ల రెబల్ అభ్యర్థులు బరిలో ఉండటంతో వారిని బుజ్జగించి, నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా పోటీ నుంచి తప్పించేలా చూడాలని నిర్ణయించారు. మిత్రపక్షాలు పూర్తి సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎక్కడా ఎలాంటి విభేదాలకు తావివ్వకూడదని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేసుకున్నారు. అదేవిధంగా, ఫేక్ వాట్సాప్ గ్రూపుల ద్వారా జరుగుతున్న దుష్ప్రచారంపై కూడా వీరి భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

## వైఎస్సార్‌సీపీ శ్రేణులందరికీ హ్యాట్సాఫ్ - వైఎస్ జగన్



**తాడేపల్లి,కలంకౌంటర్ :** శివంగుల్లా నిలబడి పోరాడిన మహిళలకు సెల్యూట్. మీ దగ్గరున్న ఆధారాలతో అన్యాయాలను వివరించండి. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ మీకు అండగా ఉంటుంది. వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్‌లోకి కూడా ఇవన్నీ ఎంటర్ చేయండి. ఎల్లకాలం టైమ్ మీది కాదు.. సమయం మారుతుంది. చట్టం ముందు మిమ్మల్ని దోషులుగా నిలబెడతాం. తప్పు చేసిన అందరికీ శిక్షపడుతుంది. రేపు 2029 ఎన్నికల్లో ఈ పరిస్థితులు ఉండవు. అన్యాయానికి గురైన వాళ్లు ఊరుకోరు. రెండింతల కసితో చంద్రబాబు ప్రభుత్వాన్ని దింపుతారు. దేవుడు కూడా చంద్రబాబు అన్యాయాలను చూస్తూ ఊరుకోడు. అన్ని సాక్ష్యాధారాలతో మరోసారి కోర్టుకు వెళ్తాం.

## రేకుల షెడ్డు కింద చదువులు.. స్పందించిన మంత్రి లోకేశ్

**అమరావతి, కలంకౌంటర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాఠశాల భవనం లేక విద్యార్థులు రేకుల షెడ్డు కింద చదువుకుంటున్న దుస్థితిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పాఠశాల భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, అల్లూరి సీతారామరాజు జిల్లా దూంబ్రిగూడ మండలంలోని ఓ పాఠశాలలో సరైన భవన సదుపాయం లేదు. దీంతో అక్కడి



విద్యార్థులు ఓ తాత్కాలిక రేకుల షెడ్డు కింద కూర్చొని చదువుకోవాల్సి వస్తోంది. ఈ హృదయవిదారక దృశ్యాలను ఓ యువకుడు వీడియో తీసి, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X' (గతంలో ట్విట్టర్)లో పోస్ట్ చేశాడు. ఈ వీడియో కొద్ది సమయంలోనే వైరల్‌గా మారి, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను వెలుగులోకి తెచ్చింది. ఈ పోస్ట్‌పై స్పందించిన మంత్రి నారా లోకేశ్, సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న కష్టాలపై ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల భవనాన్ని తక్షణమే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని స్పష్టం చేశారు.

# మచిలీపట్నంలో జయహో కూటమి..

- విజయీభవా.. అంటూ మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదాకు ఆశీర్వచనాలు
- వీర తిలకం దిద్ది దీవిస్తున్న ప్రజలు
- ప్రజల నుండి వస్తున్న ఆదరణకు అభ్యర్థుల్లో రెట్టించిన ఉత్సాహం
- తమను గెలిపిస్తే మీకు సేవకులమై పని చేస్తాం - మేయర్ అభ్యర్థి అబీదా



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** రాజకీయ చైతన్యం కలిగిన మచిలీపట్నం ప్రజలు జయహో కూటమి అంటున్నారు. గత సాధారణ ఎన్నికల్లో 50వేల బంపర్ మెజార్టీతో మంత్రి కొల్లు రవీంద్రను గెలిపించుకున్న ప్రజలు రేపు జరగబోయే నగర పాలక సంస్థ ఎన్నికల్లో కూడా కూటమికి ఓటు వేసి అభివృద్ధికి మరింత ఊతమిచ్చేందుకు సిద్ధమయ్యారు. గత రెండు రోజులుగా కూటమి బలపర్చిన టీడీపీ మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా నిర్వహిస్తున్న రోడ్ షోకు వస్తున్న అనూహ్య స్పందనను చూస్తుంటే విజయం కూటమిదే అన్న మాట ప్రతి ఒక్కరి నోట వినిపిస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె నగరంలోని 17, 18, 19, 28, 29, 30, 31, 34, 35, 43 డివిజన్లలో రోడ్ షో నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి పొద్దుపోయే వరకు నిర్వహించిన ఈ రోడ్ షోకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. కూటమి శ్రేణులతోపాటు వేలాది మంది ప్రజలు అబీదాకు మద్దతుగా రోడ్ షోలో పాల్గొన్నారు. విజయీభవ అంటూ అబీదాతోపాటు కూటమి అభ్యర్థులను ఆశీర్వదించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా కలిసి ఓట్లు అభ్యర్థించిన అబీదాకు గెలుపు కూటమిదేనంటూ భరోసా కల్పించారు. ప్రజల నుండి వస్తున్న ప్రజాదరణను చూసి రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగారు.



### మచిలీపట్నంను మహా నగరంగా తీర్చిదిద్దుతాం : అబ్దుల్ అబీదా

దేశంలోనే మూడవ మున్సిపాల్టీగా ఆవిర్భవించిన మచిలీపట్నం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైందని అబ్దుల్ అబీదా విమర్శించారు. ఎన్నో సమస్యలతో

4 లో













## ఇంటింటికి వైసీపీ అభ్యర్థి ప్రచారం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** 18 వ డివిజన్ వైసీపీ అభ్యర్థి తటవర్తి కృష్ణ శిరీష ఇంటింటికి వెళ్లి గత జగన్ ప్రభుత్వం లో మాజీ మంత్రి పేర్ని నాని చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## గెలిపిస్తే పట్టణ సమస్యలు తీరుస్తా..

### -బిజెపి అభ్యర్థి డాక్టర్ నారాయణ



**గిద్దలూరు,కలంకౌంటర్ :** మున్సిపాలిటీ ఎన్నికలలో తనను గెలిపిస్తే గిద్దలూరు పట్టణ సమస్యలను తీరుస్తానని బిజెపి అభ్యర్థి డాక్టర్ నారాయణ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం గిద్దలూరు పట్టణంలోని వైయస్సార్ సెంటర్ ఒంగోలు రోడ్డు పలు ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. పట్టణంలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం గా మారిన రాచర్ల సెంటర్ లో ఫ్లై ఓవర్ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. డా.జె.వి.నారాయణ ప్రచారంలో జిల్లా బిజెపి అధ్యక్షులు పివి కృష్ణారావు, రామాంజనేయులు, నున్నా వీర చక్రం పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎంవీ రావు ఫౌండేషన్



**కావలి,కలంకౌంటర్ :** ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం కోట మండలం, చెందోడు గ్రామం నీలగిరి గిరిజన కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి ల జ్ఞాపకార్థం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12 మంది గిరిజన కిశోర బాలికలకు పండ్లు, పౌష్టికాహారం అందజేశారు.

## మార్కాపురం జిల్లాలో వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జిలకు గృహ నిర్బంధం నోటీసులు....



**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం జిల్లాలో మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా రాంబాబు గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కేపీ నాగార్జున రెడ్డి లకు జిల్లా పోలీసులు గృహనిర్బంధన నోటీసులు అందజేశారు. ఎన్నికలలో శాంతిభద్రతలకు విఘాతం పేరుతో నోటీసులు అందజేశారు. నాయకులను గృహ నిర్బంధం చేయడం ద్వారా ఎన్నికలను ఏకపక్షం చేసేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వైఎస్సార్ సీపీ శ్రేణులు విమర్శిస్తున్నారు...





## కనక దుర్గమ్మ ను దర్శించుకున్న కేంద్ర అదనపు కార్యదర్శి పంకజ్ కుమార్ బన్సల్.

-ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :

## కూటమి అభ్యర్థులను గెలిపించండి - పల్లపాటి సుబ్రహ్మణ్యం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. 55వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి తెలుగు దేశం పార్టీ బలపరిచిన పి. విమల గాయత్రి తో కలసి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, పల్లపాటి సుబ్రహ్మణ్యం ఎన్నికల ప్రచారంలో పాల్గొని గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో మచిలీపట్నం నగరంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కూటమి బలపరిచిన అభ్యర్థులను ప్రజలు గెలిపించుకుని మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి లు చేస్తున్న నగరం అభివృద్ధిలో నగర కార్పొరేషన్ పై కూటమి జెండా లు ఎగురవేసి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, పి. వి. ఫణి కుమార్, గంజాల రవికుమార్, కోమటి వెంకటేశ్వరరావు, రంగా తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శిల్పకు జననీరాజనం

### –ప్రచారంలో జోరు పెంచిన శ్రీ శిల్ప





**ఒంగోలు, కలంకౌంటర్ :** ఒంగోలు మేయర్ అభ్యర్థి నల్లమల్లి శ్రీ శిల్పకు ఒంగోలు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలుకుతున్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఆశీస్సులతో కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున ఒంగోలు మేయర్ గా ప్రముఖ బంగారు వ్యాపారి, ఎన్వీఆర్ జువెలర్స్ అధినేత నల్లమల్లి బాలు సతీమణి నల్లమల్లి శ్రీ శిల్ప పోటీ చేయుచున్నారు. గత రెండు రోజుల నుంచి నల్లమల్లి శ్రీ శిల్ప తమ ప్రచారం జోరును పెంచింది. ఒంగోలు పట్టణంలో ప్రజలు నల్లమల్లి శ్రీ శిల్పకు జననీరాజనం పలుకుతున్నారు. అన్ని వర్గాల వారు శ్రీ శిల్పకు మద్దతు ప్రకటిస్తున్నారు. తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలు తమ సమస్యలుగా భావించి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. మరోవైపు నల్లమల్లి బాలు తనకున్న అపారమైన పరిచయాలతో నగరంలో ప్రముఖులను, అన్ని వర్గాల నాయకులను కలిసి వారి మద్దతు కూడగట్టుకుంటున్నారు. మరోపక్క ఆర్యవైశ్య సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి పార్టీ నాయకులు వారి వెంట ప్రచారంలో పాల్గొంటున్నారు.

## ప్రచారం లో దూసుకెళ్తున్న కొట్టే వెంకట్రావు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం 10 వ డివిజన్ తెలుగుదేశం, బీజేపీ బలపరిచిన జనసేన అభ్యర్థి కొట్టే వెంకట్రావు ప్రచారం లో దూసుకెళ్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్



**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ శుక్రవారం సాయంత్రం సతీసమేతంగా ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ?ఇంద్రకీలాద్రికి విచ్చేసిన కమిషనర్ దంపతులకు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ?అనంతరం కమిషనర్ కె. రామచంద్ర మోహన్ దంపతులు సాయంత్రం వేళ అత్యంత వైభవంగా జరిగిన పంచహారతుల సేవలో పాల్గొన్నారు. ?దర్శనానంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు వారికి వేదోక్తంగా ఆశీర్వచనం చేయగా, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి.కె. శీనా నాయక్ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేసారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం వైసీపీ మేయర్ అభ్యర్థి లంకా జ్యోతి నగరంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. గతంలో వై ఎస్ జగన్, పేర్ని నాని హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేస్తూ, గెలిపిస్తే నగర అభివృద్ధి కి కృషి చేస్తామని స్పష్టం చేసారు.




## కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ప్రచారం







**నర్సీపట్నం,కలంకౌంటర్ :** నర్సీపట్నం కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చింతకాయల పద్మావతి ప్రచారం లో దూసుకెళ్తున్నారు.

## అభివృద్ధి చేస్తా.. గ్లాస్ గుర్తుకు ఓటేయండి

● 72 వ డివిజన్ జనసేన కార్పొరేటర్ అభ్యర్థి అన్నం సాయి సునీత







**విజయవాడ,కలంకౌంటర్ :** నగరంలో 72 వ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా అభివృద్ధి చేస్తానని, గ్లాస్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని తెలుగుదేశం, బీజేపీ బలపరిచిన జనసేన అభ్యర్థి అన్నం సాయి సునీత విజ్ఞప్తి చేశారు. శుక్రవారం డివిజన్ లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం డివిజన్ లో ప్రజలకు అందుబా టులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థిగా కాటంగారి రాములమ్మ



**కావలి,కలంకౌంటర్ :** కావలి రూరల్ మండలం పెదపట్టపుపాలెం ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థిగా కాటంగారి రాములమ్మ పేరును ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రకటించారు.

## అర్థవీడు జడ్పీటీసి అభ్యర్థిగా బండ్లమూడి....




జడ్పీటిసి అభ్యర్థిగా బండ్లమూడి ఆంజనేయులు నామినేషన్

**గిద్దలూరు (అర్థవీడు),కలంకౌంటర్ :** అర్ధవీడు మండల ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి బండ్లమూడి ఆంజనేయులు యాదవ్ శుక్రవారం మార్కాపురంలో జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అర్థవీడు టిడిపి నాయకులు, వెంటరాగా నామినేషన్ సమర్పించారు...

## ప్రచారం లో ముందంజలో వైసీపీ మేయర్ అభ్యర్థి శ్రీదేవి









**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు వైసీపీ మేయర్ అభ్యర్థి తాడికొండ శ్రీదేవి ప్రచారం లో ముందంజలో ఉన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించిన వారవుతారని అన్నారు.నగర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. అడుగడుగునా ప్రజలు సన్మానించి స్వాగతం పలుకుతున్నారు.

## పతి కోసం సతి ప్రచారం





**ఒంగోలు,కలంకౌంటర్ :** ఒంగోలు వైసీపీ మేయర్ అభ్యర్థి కుప్పం ప్రసాద్ గెలుపు కోసం సతీమణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కుప్పం ప్రసన్న కొత్త పట్నం, బస్ స్టాండ్ నుండి మరాఠి పాలెం ప్రాంతాల్లో ప్రచారం లో పాల్గొన్నారు.



## ఓపెన్ హౌస్







**విజయనగరం,కలంకౌంటర్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ గ్రౌండ్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించిన పోలీస్ శాఖ

## టిడిపిలోకి వలసల జోరు

-- ఎమ్మెల్యే ఇంటూరి చేస్తున్న అభివృద్ధితో పార్టీలో చేరికలు





**కందుకూరు,కలంకౌంటర్ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల జోరు కొనసాగుతుంది. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం లో మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై నియోజకవర్గంలోని పలు గ్రామాల వైసీపీ నేతలు టిడిపిలోకి చేరుతున్నారు. అదేవిధంగా పట్టణంలో కూడా వలసల జోరు కొనసాగుతున్నాయి. బుధవారం మొగిలిచర్ల గ్రామంలో వైసీపీ నాయకులు టిడిపిలో చేరారు. అదేవిధంగా పట్టణంలో ముస్లిం కమ్యూనిటీకి చెందిన ఆరిఫ్ కుటుంబం బలమైన వైసీపీ నాయకులు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో ఆరిఫ్ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరి రాకతో కందుకూరు ముస్లింలలో వైయస్సార్సీపీకి కోలుకో లేని దెబ్బ తగిలింది. ఇక కందుకూరు మున్సిపాలిటీలో అన్ని వర్గాలవారు తెలుగుదేశం పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారు. వీరందరి బలంతో కందుకూరు మున్సిపాలిటీ కూడా తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు 100 శాతం ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇలానే కొనసాగితే కందుకూరు నియోజకవర్గంలో ఇంటూరి నాగేశ్వరరావు కు తిరుగులేని నాయకత్వం ఉంటుందని కందుకూరు నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు.

## వైసీపీ అభ్యర్థి ప్రచారం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** 52వ డివిజన్ లో ప్రచారంలో పాల్గొన్న వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి కనుమూరి సంతోష్ కుమార్.

## అవినీతి లంచగాండులను పునాదుల నుంచి తీసివేయాలి..

-భారత్ ఎలక్ట్రానిక్స్ విజిలెన్సు అధికారి శ్రీధర్ బాబు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** భారతదేశ పవిత్రతను కాపాడడానికి లంచగొండులను, అవినీతికి దోహదపడి వ్యక్తులను పునాదుల నుండి తీసివేయాలని భారత్ ఎలక్ట్రానిక్స్ విజిలెన్సు అధికారి శ్రీధర్ బాబు అన్నారు. అవినీతి నిరోధక దినోత్సవం వారోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం మచిలీపట్నం లేడీ యాంప్తుల్ ప్రభుత్వ బాలికల కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే అవినీతి లంచగొండి పై పోరాటానికి నడుము కట్టాలని అన్నారు. ఏ ప్రభుత్వ శాఖలోనైనా లంచం అడిగే వ్యక్తులను పసిగట్టి అవినీతి నిరోధక శాఖకు అప్పగించాలని ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటూ అవినీతికి లంచగొండికి పాల్పడి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రిన్సిపాల్ పి.లక్ష్మి మాట్లాడుతూ అవినీతిపరులు,లంచగొండల వలన సమాజం పాడైపోతుందని వారిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కేంద్ర స్థాయిలో విజిలెన్స్ అధికారులు,రాష్ట్రస్థాయిలో అవినీతి నిరోధక శాఖ అధికారులు నిరంతరం పనిచేస్తున్నారని ఇరువురు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ, పురవీధుల్లో అవినీతికీ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎన్. ఎస్. ఎస్.ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాధ్ బాబు అధ్యాపకులు విజయశ్రీ, పార్వతి, మున్వర్, శ్రీనివాస్, జయప్రకాష్ పాల్గొన్నారు.

## నిత్యం అందుబాటులో ఉంటా

-47 వ డివిజన్ వైసీపీ అభ్యర్థి ఎస్ ఎన్ గుప్తా







**మచిలీపట్నం, కలంకౌంటర్ :** తనను గెలిపిస్తే డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని 47 వ డివిజన్ వైసీపీ అభ్యర్థి ఎస్ ఎన్ గుప్తా అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

# పెద్ద యాదర సర్పంచ్ మరో ఏడుగురుపై క్రిమినల్ కేసు కొట్టివేత..

### -మచిలీపట్నం స్పెషల్ మొబైల్ కోర్టు తీర్పు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం మండలం పెద్దయదర సర్పంచ్ గళ్ళ తిమోతి మరో ఏడుగురుపై బందరు తాలూకా పోలీసులు నమోదు చేసిన క్రిమినల్ కేసును ఐదు సంవత్సరాల విచారణ అనంతరం కేసు కొట్టివేస్తూ నిందితులను నిర్దోషులుగా విడుదల చేస్తూ మచిలీపట్నం స్పెషల్ మొబైల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.బి టి. ఎస్ సుందరి శుక్రవారం సాయంత్రం తీర్పు చెప్పారు. ఆరు సంవత్సరాల పాటు సుదీర్ఘకాలంగా కేసు విచారణ జరిగింది. నిందితులు మేము జనసేన పార్టీ కార్యకర్తలమని పెదయాదర గ్రామంలో జనసేన జెండాపై గళ్ళ తిమోతి సర్పంచ్ గా గెలవడం ఓర్వలేక పెదయాదర కి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కుట్ర పన్ని అప్పటి ఎమ్మెల్యే సహకారంతో అక్రమంగా కేసు బనాయించారని తమ వాదన కోర్టు ముందు ఉంచారు. కేసు విచారణ అనంతరం ఉభయ వర్గాల వాద ప్రతివాదనలు విన్న పిదప నిందితులపై నేరారోపణకు తగిన సాక్ష్యాధారాలు లేవని కేసు కొట్టివేస్తూ న్యాయమూర్తి జేబీటీఎస్ సుందరి తీర్పు చెప్పారు. నిందితులు తరపున లంకిశెట్టి బాలాజీ, వందంశెట్టి జగతి శ్రీ, లంకిశెట్టి సాయి ఫణి సంతోష్, చిన్నంశెట్టి ఆశా నాగ మౌనిక న్యాయవాదులుగా వ్యవహరించారు. ఎంతోకాలంగా కేసు విచారణలో తిరిగిన చివరకు న్యాయం గెలిచిందని పెదయాదర నుండి నుండి ఎంపీటీసీగా నామినేషన్ వేసిన రోజునే న్యాయదేవత తీర్పు తమకు అనుకూలంగా రావడం ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ గల్లా తిమోతి హర్షం వ్యక్తం చేశారు. నిందితులు న్యాయవాదులను ఘనంగా సన్మానించారు.

# అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం

### -శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ..



**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎన్ డిఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. మార్కాపురం పట్టణంలో ఛైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జున్ , కౌన్సిలర్ అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. రెండో రోజు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కూటమి ఛైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జున గారికి మరియు కూటమి కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా 13,14,15,16 వ వార్డుల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేశామని మరియు వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తిచేసి నీటిని కూడా నల్లమల్లసాగర్ కు విడుదల చేశామని అన్నారు. ఈ ప్రాంతానికి హార్టికల్చర్ హబ్ తీసుకువచ్చామని, మార్కాపురం పట్టడానికి ఇంటింటికి పైప్ లైన్ ద్వారా నీటిని అందించే పనిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, 35 కోట్ల రూపాయలతో పట్టణంలో పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశామని త్వరలోనే వాటికి పూర్తి చేస్తామని, 30 కోట్ల రూపాయలతో సిసి డ్రైనేజీ లు పూర్తి చేస్తామని అన్నారు. పట్టణ శివారు ప్రాంతాలైన చెన్నరాయునిపల్లి, పూల సుబ్బయ్య కాలని ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఛైర్మన్ అభ్యర్థి అయిన వక్కలగడ్డ మల్లికార్జున ని, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను మరింత మెజార్టీతో గెలిపించాలని తద్వారా మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించండి

### -48 వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి నాగబాబు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఓటు కోసమే వచ్చే వారు కావాలా? ఎప్పుడూ డివిజన్ ప్రజలకు అందుబాటులో వుండే వారు కావాలో ఓటర్లు ఆలోచన చేసి బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని 48 వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి రాజులపాటి నాగ బాబు విజ్ఞప్తి చేసారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇంటింటికి వెళ్లి వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు.





# మచిలీపట్నంలో జయహో కూటమి..

(మొదటి పేజీ తరువాయి)

నగర ప్రజలు కునారిల్లారన్నారు. డ్రైనేజీల్లో మురుగు పారక.. కుళాయిల్లో చుక్క నీరు రాని పరిస్థితులను ప్రజలు గతంలో చూశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సమస్యను పరిష్కరిస్తూ నేడు సమస్యలు లేని మహా నగరంగా తీర్చిదిద్దామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి కృషి ఫలితంగా నగరంలో అనేక రోడ్ల నిర్మాణాలు, డ్రైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. చిన్నపాటి వర్షానికే ముంపుకు గురయ్యే పరిస్థితుల నుండి బయటకు తీసుకురాగలిగామన్నారు. ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి త్వరలోనే మురుగు నీటి శుద్ధి కర్మాగారాల పనులు ప్రారంభించబోతున్నామన్నారు. పోర్టు పనులు కూడా త్వరలో పూర్తి కాబోతున్న నేపథ్యంలో మచిలీపట్నంలో గోవా షిప్ యార్డ్ ఏర్పాటు కాబోతుందన్నారు. 8వేల కోట్ల పెట్టుబడితో ఏర్పడే గోవా షిప్ యార్డ్ ద్వారా 10వేల మందికి ఉపాధి అవకాశాలు రాబోతున్నాయన్నారు. మచిలీపట్నంలో జరుగుతున్న అభివృద్ధి మరింత ఊతమందించేందుకు ముందుకు వచ్చిన తమను కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిపించాలని 60 డివిజన్ల కూటమి కార్పొరేటర్ అభ్యర్థులతో కలిసి అబీదా కోరారు.



# కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా ఎన్నికల ప్రచారం దృశ్యాలు..

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

















OWNER, PUBLISHER AND EDITOR BY : CH.VASAVIDEVI, PRINTED AT : SANAM VENKATA RAJASEKAR ARUNODAYA NOTE BOOK MANUFACTURERS PVT LMT, 33-5-9, 3RD FLOOR, PAPAIAH STREET, SEETHARAMPURAM, VIJAYAWADA, KRISHNA , AP - 520002. PRGI NO. APTEL/2016/69464. CELL 9346935672.